16-02-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఈ సమయంలో అందరి సుఖ-సంపదలను పంచ వికారాల రూపీ రావణుడు దివాలా తీయించాడు, మీరు ఇప్పుడు రావణ రూపీ శత్రువుపై విజయం పొంది జగత్ జీతులుగా అవుతారు"

ప్రశ్న:- డ్రామా యొక్క ఏ రహస్యాన్ని తెలుసుకున్న కారణముగా పిల్లలైన మీ ఆలోచనలు చాలా ఉన్నతముగా ఉంటాయి?

జవాబు:- డ్రామానుసారముగా ప్రభావము దానంతట అదే వెలువడుతూ ఉంటుంది అని మీకు తెలుసు. ఇక అప్పుడు భక్తుల గుంపులు వస్తాయి, ఆ సమయములో సేవ జరగజాలదు. 2. బాబా పిల్లలు ఎవరైతే ఇతర ధర్మాలలోకి కన్వర్ట్ అయిపోయారో, వారు వెలువడుతారు, అందుకే వీరి నుండి ఎవరో ఒకరు వెలువడి పిల్లలుగా అయి అనంతమైన తండ్రి నుండి తమ వారసత్వాన్ని తీసుకోవాలి అని మీకు చాలా ఉన్నతమైన ఆలోచనలు ఉంటాయి. వీరిలో ఎవరో ఒకరు వెలువడి ధనాన్ని ఇవ్వాలి అన్న ఆలోచన మీకు ఉండదు. కానీ, ఇక్కడ శివబాబా చదివిస్తున్నారు అన్న నిశ్చయము ఏర్పడాలి మరియు బాబా నుండి వారసత్వాన్ని తీసుకునేందుకు పరుగుపెట్టాలి.

పాట:- తల్లిదండ్రుల దీవెనలను తీసుకోండి... (లేలో దుయాయేం మా బాప్ కీ...)

ఓంశాంతి. సేవను సర్వీస్ అని కూడా అంటారు. మొదట మాతా-పితలు సేవ చేస్తారు. ఇప్పుడు చూడండి, ప్రాక్టికల్ గా చేస్తున్నారు కదా. ఇప్పటి నుండే అన్ని నియమాలు, నిబంధనలను పరమపిత పరమాత్మ వచ్చి స్థాపన చేస్తారు. పిల్లలైన మీరు వస్తారు, మమ్మా బాబా అని అంటారు కావున మమ్మా బాబా కూడా మీ సేవను చేస్తారు. హద్దులోని మాతా-పితలు కూడా పిల్లల సేవను చేస్తారు. మాత, పిత, గురువు, వారందరూ లౌకికం వారు, వీరు పారలౌకికమైన వారు. లౌకికము వారి గురించైతే అందరికీ తెలుసు. తప్పకుండా తండ్రి జన్మనిస్తారు, టీచర్ చదివిస్తారు అనగా శిక్షణను ఇస్తారు, తర్వాత వానప్రస్థావస్థలో గురువును స్వీకరించడం జరుగుతుంది. ఈ ఆచారం ఎప్పటి నుండి ప్రారంభమైంది? ఇప్పటి నుండే అది ప్రారంభమవుతుంది. ఈ సమయంలోనే సద్గురువు వస్తారు, నేను మీకు తండ్రిని కూడా, శిక్షకుడిని కూడా మరియు సద్గురువును కూడా అని అర్థం చేయిస్తారు. తండ్రికి పిల్లలుగా అయ్యారు. శిక్షకుని రూపంలో వీరి నుండి శిక్షణను పొందుతున్నారు. చివరిలో సద్గురువుగా అయి మిమ్మల్ని సత్యఖండంలోకి తీసుకువెళ్తారు. మూడు పనులనూ ప్రాక్టికల్ గా చేస్తారు. పిల్లలైన మీరు మాతా-పిత అని అంటారు కావున తండ్రి కూడా స్వీకరిస్తారు. అందరు పిల్లలు ఒకే సమానమైన సుపుత్రులుగా ఉండలేరని మీకు తెలుసు. ఇక్కడ కూడా అందరు పిల్లలు సుపుత్రులుగా లేరు అని అనంతమైన తండ్రి అంటారు. ఇదైతే మీకు కూడా తెలుసు. ఇప్పుడు ఇది రావణ రాజ్యము. ఇది విద్వాంసులు, పండితులు మొదలైనవారెవరికీ తెలియదు. ఎవరైనా వచ్చినప్పుడు, ముందు వారిని - మీకు ఏం కావాలి అని అడగాలి. కొందరు శాంతిని కోరుకుంటారు, అందుకే గురువు కోసం వెతుకుతూ ఉంటారు. సత్యయుగంలోనైతే ఎవరూ గురువులు మొదలైనవారి కోసం వెతకరు ఎందుకంటే అక్కడ దుఃఖితులుగా ఉండరు. అక్కడ అప్రాప్తి అనే వస్తువేదీ ఉండదు. ఇక్కడైతే ఏదో ఒక వస్తువుపై ఆశ పెట్టుకుని గురువు వద్దకు వెళ్తారు. తమ మనోకామనలు పూర్తయ్యాయి అని ఎవరి నుండైనా వింటే ఇక స్వయం కూడా వాళ్ళ వెనుక వెళ్తారు. సన్యాసులు పవిత్రంగా అవుతారు కావున వారి మహిమ పెరగవలసిందే. ఎంతోమంది శిష్యులుగా అవుతారు. ఎవరైతే పవిత్రంగా అవుతారో, వారి మహిమను తప్పకుండా తండ్రి చేయిస్తారని వివేకము కూడా చెప్తుంది. మీరు పవిత్రంగా అవుతారు కావున మీకెంత మహిమ జరుగుతుంది. మీ ద్వారా మనుష్యుల కళ్యాణము 21 జన్మల కొరకు జరుగుతుంది. సర్వ మనోకామనలు 21 జన్మల కొరకు పూర్తవుతాయి. పరమాత్మ ఎప్పుడు వస్తారు, జగదాంబ ఎవరు, ఎవరి ద్వారా మా మనోకామనలన్నీ పూర్తవుతాయి అనేది కూడా మీకు తెలుసు కానీ ప్రపంచంలోని వారెవ్వరికీ తెలియదు. ఇప్పుడు అందరూ ఘోర అంధకారంలో ఉన్నారు. యథా రాజా రాణి తథా ప్రజా... మొదట తక్కువ అంధకారము ఉంటుంది, తర్వాత కలియుగములో ఘోర అంధకారము ఏర్పడుతుంది. మాయ రాజ్యాన్ని ఘోర అంధకారము అని అంటారు. తండ్రి అంటారు, భారత్ యొక్క అతి పెద్ద శత్రువులు మాయ రూపీ పంచ వికారాలే. ఈ మాయా రావణుడు సీతలను అపహరించాడని అనగా తన సంకెళ్ళలో ఖైదీ చేసాడని మీకు తెలుసు. తండ్రి ఈ అత్యంత పెద్ద శత్రువు నుండి విముక్తులుగా చేసేందుకు వస్తారు. ఇంత సుసంపన్నముగా ఉన్న భారత్ ను ఇంత నిరుపేదగా ఎవరు తయారుచేసారు అన్నది కూడా ఎవరికీ తెలియదు. ఈ రావణుడే పెద్ద శత్రువు. ఇతను ప్రవేశించిన కారణముగా భారత్ పరిస్థితి ఇలా అయిపోయింది. మీలో క్రోధమనే

భూతము ఉంది అని అంటారు కదా. కానీ ఈ పంచ వికారాలనే భూతాలు అని అంటారని మనుష్యులకు తెలియదు. ఈ భూతాలు అనగా రావణుడే అందరికన్నా పెద్ద శత్రువు. అంతేకానీ, ముసల్మానులు లేక క్రైస్తవులు భారత్ ను నిరుపేదగా చేసారని కాదు. అలా కాదు. అందరి సుఖ-సంపదలను ఈ రావణుడే దివాలా తీయించాడు. ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పుడు సన్యాస ధర్మము వచ్చి 1500 సంవత్సరాలయ్యింది. వారి సంఖ్య ఎంతో వృద్ధి చెందింది. అలా వృద్ధి చెందుతూ, వృద్ధి చెందుతూ ఇప్పుడు శిథిలావస్థకు చేరుకున్నారు. ఇప్పుడు మీదైతే సతోప్రధానమైన కొత్త వృక్షము.

ఇప్పుడు మీరు రావణునితో యుద్ధము చేస్తున్నారు. గీతలో రావణుని పేరు లేదు. వారు హింసాయుత యుద్ధాన్ని చూపించారు. తండ్రి అంటారు, మీరు ఈ పంచ వికారాల రూపీ రావణునిపై విజయం పొందడం ద్వారా జగత్ జీతులుగా అవుతారు. ఇతర ధర్మాలన్నీ అయితే తిరిగి వెళ్ళాలి, ఎందుకంటే సత్యయుగములో ఒకే ధర్మము, ఒకే రాజ్యము మాత్రమే ఉంటాయి. ఎవరైతే దానిని కల్పపూర్వము తీసుకున్నారో, ఎవరైతే సూర్యవంశీయులుగా అయ్యారో, వారే సతోప్రధానమైన నంబర్ వన్ రాజ్యాన్ని పరిపాలిస్తారు. సత్యయుగములో ఒకే ధర్మము ఉండేది. తర్వాత పునర్జన్మలు తీసుకుంటూ, తీసుకుంటూ ఇప్పుడు చాలా వృద్ధి జరిగింది. ఏ విధముగా ఇతర ధర్మాలలో కూడా అనేక రకాలుగా వృద్ధి జరిగిందో, అలాగే ఇందులో కూడా బ్రహ్మ సమాజమువారు, ఆర్య సమాజమువారు, సన్యాసులు మొదలైనవారు ఎంతమంది ఉన్నారు, ఇది ఆశ్చర్యం కదా. నిజానికి అందరూ భారతవాసులే, ఒక్క ఆది సనాతన దేవీ-దేవతా ధర్మానికి చెందినవారే కదా. పై నుండి అదే వంశవృక్షము వస్తుంది కదా. భారతఖండమే సత్యఖండము, అక్కడికి తండ్రి వచ్చి దేవీ-దేవతా ధర్మంలోకి ట్రాన్స్ఫర్ చేస్తారు. ఇది మీకే తెలుసు. మొదట ఏడు రోజుల భట్టీలో ఉంచి శూద్రుల నుండి బ్రాహ్మణులుగా చేయవలసి ఉంటుంది. సన్యాసులకైతే వైరాగ్యము కలుగుతుంది, దానితో వారు అడవులకు వెళ్ళిపోతారు. అసలు వారి మార్గమే వేరు. ఇళ్ళూ-వాకిళ్ళను వదిలి వెళ్ళిపోతారు. వారికి ఏ కష్టమూ ఉండదు. అయితే, మనస్సులో ఎన్నో సంకల్పాలు వస్తాయి. కామ వికారము నుండైతే విముక్తులవుతారు. కానీ క్రోధము వస్తుంది, వారిలో కూడా నంబరువారుగా అయితే ఉంటారు కదా. కొందరు ఉత్తములుగా, కొందరు మధ్యములుగా, కొందరు కనిష్ఠులుగా ఉంటారు, కొందరైతే పూర్తిగా అశుద్ధముగా కూడా ఉంటారు. సత్యయుగములో కూడా అందరూ సుఖముగానే ఉంటారు కానీ నంబరువారు పదవులైతే ఉంటాయి కదా. సూర్యవంశీ రాజు-రాణి, ప్రజలు, చంద్రవంశీ రాజు-రాణి, ప్రజలు.... ఇలా ఉత్తములుగా, మధ్యములుగా, కనిష్ఠులుగా అయితే ఉంటారు. ఇలా అన్ని ధర్మాలలోనూ ఉంటారు. కావున తండ్రి కూర్చొని అన్ని రహస్యాలను అర్థం చేయిస్తారు. ఈ మార్గంలో కష్టాలు ఎన్నో ఉంటాయి, సన్యాస మార్గంలో ఇన్ని కష్టాలు ఉండవు. వారికి వైరాగ్యము రాగానే సన్యాసము తీసుకుంటారు, ఇక అంతే. కొందరు ఫెయిల్ అవుతారు. ఎవరైతే పక్కాగా ఉంటారో వారు మళ్ళీ తిరిగి వెళ్ళడం కష్టము. ఇక్కడైతే గృహస్థ వ్యవహారములో ఉంటూ పవిత్రముగా ఉండాలి. తండ్రి అర్థం చేయిస్తారు, ఎవరైతే ఇరువురూ కలిసి ఉంటూ కూడా మధ్యలో జ్ఞాన-యోగాలు ఖడ్గాన్ని ఉంచుతారో, వారే సాహసవంతులు. ఇలా ఒక కథ కూడా ఉంది, కుండను నా తలపై పెట్టు కానీ, నీ శరీరము నా శరీరానికి తగులకూడదు అని అందులో అంటారు. అనగా వికారాల భావన ఉండకూడదు అని అర్థము. కానీ వారు అక్కడ అది కేవలం శరీరము విషయమని భావించారు. విషయమంతా వికారాలకు సంబంధించినది. అనగా వివస్త్రగా అవ్వకూడదు. కామాగ్నిలో కాలిపోకూడదు. ఇది చాలా పెద్ద గమ్యము కావున ప్రాప్తి కూడా చాలా పెద్దగా ఉంది. సన్యాసులు పవిత్రముగా అవుతారు కావున వారికి కూడా ఎంత ప్రాప్తి ఉంటుంది. చాలా గొప్ప, గొప్ప మహా మండలేశ్వరులుగా అయి కూర్చున్నారు, మహళ్ళలో ఉంటారు. చాలామంది వెళ్ళి వారి ముందు ధనం ఉంచుతారు. వారి చరణాలను కడిగి ఆ నీటిని తాగుతారు. ఎంతో మహిమ జరుగుతుంది. కానీ నంబర్ వన్ మహిమ ఈశ్వరునిదే. వారే స్వర్గ రచయిత. అక్కడ మాయ యొక్క నామ-రూపాలే ఉండవు. సన్యాసులు కూడా పంచ వికారాలే మాయ అని అర్థం చేసుకోరు. వారు కేవలం పవిత్రముగా ఉంటారు. వారికి డ్రామాలో ఇదే పాత్ర ఉంది. వారిది హఠయోగ సన్యాసము. మీది రాజయోగ సన్యాసము. వారు రాజయోగాన్ని నేర్పించలేరు. వారు శంకరాచార్యులు, మీరు శివాచార్యులు. మీరు కూడా మాకు భగవంతుడు వచ్చి చదివిస్తున్నారు అని పరిచయము ఇస్తారు. వారు తప్పకుండా స్వర్గానికి యజమానులుగా తయారుచేస్తారు. నరకానికి యజమానులుగా అయితే చేయరు. వారు స్వర్గానికే రచయిత. కావున గృహస్థములో ఉంటూ పవిత్రముగా ఉండాలి, ఇందులోనే శ్రమ ఉంది. కన్యను వివాహం చేసుకోకుండా ఉండనివ్వరు. ఇంతకుముందు వికారాల కోసం వివాహం చేసేవారు. ఇప్పుడు వికారీ వివాహాన్ని క్యాన్సల్ చేసి జ్ఞాన చితిపై కూర్చొని పవిత్రమైన జంటగా అవుతారు. కావున స్వయాన్ని పరిశీలించుకోవాలి - మాయ ఎక్కడా చలింపజేయడం లేదు కదా, మనస్సులో తుఫానులైతే రావడం లేదు కదా. మనస్సులో సంకల్పాలు వచ్చినా కానీ కర్మేంద్రియాలతో ఎప్పుడూ వికర్మలు చేయకూడదు. సోదరీ, సోదరులుగా భావించడం ద్వారా, జ్ఞాన చితిపై కూర్చోవడం ద్వారా కామాగ్ని అంటుకోదు. ఒకవేళ ఈ అగ్ని అంటుకుంటే అధోగతిని

పొందుతారు. నిజానికి మొత్తం ప్రపంచమంతా సోదరీ-సోదరులే. కానీ ఎప్పుడైతే తండ్రి వస్తారో అప్పుడు మనం వారికి చెందినవారిగా అవుతాము. ఇప్పుడు మీరు ప్రాక్టికల్ గా బ్రహ్మ ముఖవంశావళిగా ఉన్నారు. మీ స్మృతిచిహ్నాలు కూడా ఇక్కడ ఉన్నాయి. అదర్ కుమారి మందిరం కూడా ఉంది కదా. ఎవరైతే కామ చితి నుండి దిగి జ్ఞాన చితిపై కూర్చుంటారో - వారిని అదర్ కుమారి అని అంటారు. మీరు సన్యాసులకు కూడా అర్థం చేయించవచ్చు. అంతేకానీ ఎవరి వెనుక అనవసరంగా తల బాదుకోకూడదు. పాత్రులైన జిజ్ఞాసువులు ఉంటే వారు ఒంటరిగా వచ్చి ప్రేమగా అర్థం చేసుకుంటారు. కొందరు అపహాస్యం చేసేందుకు కూడా వస్తారు, కావున నాడిని చూసి అటువంటి మందును ఇవ్వాలి. పాత్రులకే దానమివ్వాలి అని తండ్రి అన్నారు.

ఈ రోజుల్లో ప్రపంచం చాలా చెడుగా ఉంది. సన్యాసులైతే కాషాయ వస్త్రాలను ధరించి వెళ్ళి వేరుగా ఉంటారు. వారికేదో ఒకటి లభిస్తుంది. ఆనందంగా తింటూ, తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో వారి ప్రభావం ఉంది కదా. మీలో కూడా ఎవరైతే మంచి సేవను చేస్తారో వారి మహిమ ద్వారా ఇతరుల మహిమ కూడా వెలువడుతూ ఉంటుంది. ఏ పిల్లలైతే మంచి సేవ చేస్తారో వారిని చూసి అందరూ వీరి తల్లిదండ్రులు కూడా అలాంటివారై ఉంటారు అని అంటారు. తప్పకుండా కష్టపడాలి. సన్యాసులకైతే ఇంట్లో కూర్చునే వైరాగ్యము వస్తుంది, దానితో వారు హరిద్వార్ కు వెళ్ళిపోతారు. అక్కడ ఎవరినైనా గురువుగా చేసుకుంటారు. ఇక్కడి విధానము అతీతమైనది. దీని వర్ణన ఎక్కడా లేదు. గీతను కూడా అసత్యముగా చేసేసారు. ఈ మొదటి విషయం ప్రత్యక్షమైనట్లయితే బి.కె.లు అందరూ ఎంతో ప్రసిద్ధులైపోతారు. అందరూ మీపై బలిహారమవుతారు. ప్రభావమైతే వెలువడుతుంది కదా. ఇప్పుడైతే మిమ్మల్ని ఎంతగానో ఎదిరిస్తూ ఉంటారు. మొదట ఇంట్లోని వారే శత్రువులుగా అవుతారు. ఈ బాబాకు కూడా ఎంతమంది శత్రువులుగా అయ్యారు. శ్రీకృష్ణుని గురించి కూడా - అందరినీ ఎత్తుకొనిపోయేవారు అని అంటారు కదా. ఎన్ని కళంకాలను మోపారు. ఇది కూడా డ్రామాలో నిశ్చయించబడి ఉంది. డ్రామానుసారముగా ప్రభావము దానంతట అదే వెలువడుతూ ఉంటుంది. ఇక అప్పుడు భక్తుల గుంపులు వస్తాయి. కానీ ఆ గుంపులలో సేవ జరుగజాలదు. సన్యాసుల వద్ద అలా గుంపులుగా ఉంటే వారు సంతోషపడతారు. కానీ ఇక్కడ కోట్లాదిమందిలో ఏ ఒక్కరో వెలువడుతారని మీకు తెలుసు. సన్యాసులు ఎలా ఆలోచిస్తారంటే - వీరిలో ఎవరో ఒకరు వెలువడుతారు, వారు ధనం ఇస్తారు అని. కానీ మీకు ఎలాంటి ఆలోచన నడుస్తుందంటే - వీరి నుండి ఎవరో ఒకరు వెలువడి పిల్లలుగా అయి వారసత్వాన్ని తీసుకోవాలి అని. కావున ఎంత తేడా ఉంది. మీరు భాషణ చేసినప్పుడు నా పిల్లలు ఎవరైతే ఇతర ధర్మాలలోకి కన్వర్ట్ అయ్యారో, వారు వెలువడుతారు. కొందరు ఆర్యసమాజం నుండి, కొందరు ఇంకెక్కడి నుండో వెలువడుతారు. కావున తమ ధర్మానికి చెందినవారు బ్రహ్మకుమార-కుమారీల వద్దకు వెళ్ళిపోయారు అని వారు విన్నప్పుడు తమ పరువుపోయిందని భావిస్తారు. ఇందులో అర్థం చేయించే యుక్తి ఎంతగానో కావాలి. మొదటైతే తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. తప్పకుండా శివబాబాయే చదివిస్తున్నారు అని కొందరు వ్రాసి ఇస్తారు కూడా కానీ అంత మాత్రాన సంతోషపడిపోకూడదు. నిశ్చయం ఏమాత్రమూ కూర్చోలేదు. కొందరు పిల్లలు ఉత్తరాలు కూడా వ్రాస్తారు కానీ బాబా వ్రాస్తారు - నీకు నిశ్చయం ఏమాత్రమూ లేదు అని. అత్యంత ప్రియమైన తండ్రి నుండి వారసత్వము లభిస్తుంది అన్న నిశ్చయం ఏర్పడినట్లయితే ఒక్క క్షణము కూడా ఆగలేరు. పేదవారు వెంటనే పరుగుపెడతారు అని వివేకం చెప్తుంది. షావుకార్లలో ఏ ఒక్కరో వెలువడుతారు. సాధారణమైనవారు కొందరు వెలువడుతారు. ఎవరైనా వస్తే ఇది రాజయోగ పాఠశాల అని చెప్పండి. ఏ విధంగా డాక్టరీ యోగము ఉంటుందో అలా ఇది రాజయోగము, దీని ద్వారా రాజులకే రాజులుగా అవ్వాలి. మనుష్యుల నుండి దేవతలుగా అవ్వడమే మన లక్ష్యము. అచ్ఛా.

మధురాతి-మధురమైన చాలాకాలం దూరమై తర్వాత కలిసిన పిల్లలకు నంబరువారు పురుషార్థానుసారముగా బాప్ దాదా యొక్క ప్రియస్మృతులు. ఎవరైతే పురుషార్థం చేసి తమ సమానముగా తయారుచేస్తారో, వారే హృదయం పైకి ఎక్కుతారు. ఇకపోతే తండ్రి అయితే అందరినీ తప్పకుండా ప్రేమిస్తారు. అచ్ఛా - ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. కర్మేంద్రియాలతో ఏ వికర్మలూ చేయకూడదు. జ్ఞానము మరియు యోగబలముతో మనస్సులోని తుఫానులపై విజయం ప్రాప్తి చేసుకోవాలి.

2. మాత-పితల పేరు ప్రఖ్యాతమయ్యే విధంగా సేవ చేయాలి. అందరి ఆశీర్వాదాలు లభిస్తూ ఉండాలి.

వరదానము:- మీ అనాది స్వరూపంలో స్థితులై సర్వ సమస్యలను సమాధానపరిచే ఏకాంతవాసి భవ

ఆత్మ స్వధర్మము, సుకర్మ, స్వస్వరూపము మరియు స్వదేశము - శాంతి. సంగమయుగపు విశేష శక్తి సైలెన్స్ శక్తి. మీ అనాది లక్షణము శాంతి స్వరూపంగా ఉండటము మరియు సర్వులకు శాంతిని ఇవ్వటము. ఈ సైలెన్స్ శక్తిలోనే విశ్వంలోని సర్వ సమస్యల సమాధానము ఇమిడి ఉంది. శాంత స్వరూప ఆత్మ ఏకాంతవాసిగా ఉన్న కారణంగా సదా ఏకాగ్రముగా ఉంటుంది మరియు ఏకాగ్రత ద్వారా పరిశీలించే మరియు నిర్ణయం తీసుకునే శక్తి ప్రాప్తిస్తుంది. అది వ్యవహారము మరియు పరమార్థము, ఈ రెండింటిలోనూ సర్వ సమస్యలకు సహజమైన సమాధానము.

స్లోగన్:- మీ దృష్టి, వృత్తి మరియు స్మృతి యొక్క శక్తి ద్వారా శాంతిని అనుభవం చేయించడమే మహాదానులుగా అవ్వడము.